
AP 4PG 27 01 2025 MONDAY qxp_Layout 1 26-01-2025 09:36 PM Page 1




అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 27- 01 - 2025

# స్వాతంత్ర్య సమరయోధులకు మనం రుణపడి ఉండాలి

ఉరవకొండ, జనవరి 26 (అనంత ప్రభ)

స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఎంతో రుణపడి ఉండాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఉరవకొండ నియోజకవర్గంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు ఘనంగా పూలమాలలు వేసి ముఖ్య అతిథులు వక్తలు నివాళులర్పించారు.

ఉరవకొండ మొదట తరగతి న్యాయస్థానంలో న్యాయమూర్తి దుర్గా కళ్యాణి అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి

తాసిల్దార్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్, గ్రామపంచాయతీ, పోలీస్ సర్కిల్ కార్యాలయాల్లో, అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో వేడుకలు జరిగాయి.

వేడుకల్లో భాగంగా వక్తలు ఉక్కీసుల గోపాల్ మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారన్నారు ఆగస్ట్ 15 రోజున జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు, మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేస్తారన్నారు . స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు, ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు, జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పుతారు, ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు, ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు.

జనవరి 26 నాడు జెండాను అప్పటికే కర్ర/ పోల్ కి పైన కట్టి ఉంచుతాము కనుక ఆగస్ట్ 15 లాగా జెండాను కింది నుండి పైకి లాగమని ఆయన తెలిపారు

దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగురవేస్తారు, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది,

స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు, అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు, దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు, అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను ఎగురవేస్తారు, గణతంత్ర దినోత్సవం నాడు





రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయన్నారు

ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు దామోదర్ నాయుడు, దేవినేని లీలావతి, రామ్ మోహన్, నాగేంద్ర, లాయర్ బాబు, శీనప్ప, జయరాజు, సురేష్, చిన్నా రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో: జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కరస్పాండెంట్ కిరణ్, సాయి ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కిరణ్, మహేశ్వరి పాఠశాలలో శ్రీమతి సునందమ్మ, శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పొత్తూరి నాగరత్నమ్మ, బసవేశ్వర పాఠశాలలో వైకుంఠం గోవర్ధన్ చౌదరి, మహాత్మా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మీనుగ జయ ప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, విచిత్ర వేషధారణలు ప్రదర్శకులను ఆకట్టుకున్నాయి. విడపనకల్, వజ్రకరూర్, కూడేరు వెలుగుప్ప తదితర మండలాల్లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో, బ్యాంకుల్లో జండా ఆవిష్కరణ జరిగింది

## పామిడిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




పామిడి, జనవరి 26 (అనంత ప్రభ)

1950 జనవరి 26 తరుకు భారత రాజ్యాంగం ఆమోదించబడింది.75 పూర్తి చేసుకొని 76: సంవత్సరంలోకి అడుగుపెట్టి న సందర్భంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నము. భారతీయులపై పరదేశీయులు వాళ్ళ యొక్క అభిప్రాయాన్ని బలవంతంగా మన మీద పెత్తనం చలామని చేస్తూ బలవంతమైన పరిపాలన దాదాపు 200 సంవత్సరాలు పైగా పాలించారు. ఈ అధర్మాన్ని తట్టుకోలేక భారతీయులందరికీ సంతోషంగా సమానత్వంగా ఉండాలని నిరంతర పోరాటం చేసి ప్రాణాలు బలిదానంగా ఇచ్చి భారతీయులందరికీ స్వేచ్ఛ భావన కలిగే విధంగా పోరాటాలు చేసి ఒక ప్రత్యేక రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటు చేసి మన దేశంలో స్వేచ్ఛగా భారతీయుడు సంతోషంగా జీవించాలి అని చెప్పి రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మరి ఇప్పటికి 75 సంవత్సరాలు గడిచిపోయింది వాళ్ళు బలిదానాలకి మరి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికి ఈ రోజు కూడా మన భారతదేశంలో అదే గుత్తాధిపత్యం జరుగుతూనే ఉంది ఈ రాజకీయ వ్యవస్థ ఏదైతే ఉందో ఇది పూర్తిగా నిర్వీర్యమై స్వార్థాల కోరల్లో చిక్కుకొని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేస్తూ విద్యార్థులు, రైతులు పలు రంగాల వారి యొక్క సామర్థ్యాన్ని నిర్వీర్యం చేసే విధంగా అందరికీ ఆశలు ప్రలోభాలకు గురి చేస్తూ మోసం చేస్తూ బద్ధకస్తుల్ని చేసి పరిపాలన సాగుతున్నాయి. స్వతంత్రం సమానత్వం కోసం పోరాడి కొన్ని వేల మంది చరిత్రపుటల్లో వాళ్ళ ప్రాణాలను త్యాగం చేసి ఈరోజు పుస్తకాల్లో చదువుకుంటున్న వారి యొక్క ఆశ కిరణం ఈరోజు పూర్తిగా నిర్వీర్యమైంది. రాజ్యాంగ వ్యవస్థని అడ్డుపెట్టుకొని ప్రజల్ని మూరు□ల్ని చేస్తూ సోమరుల్ని చేస్తూ పాలకులు, అధికారులు అత్యాశలకు పోయి సమానత్వాన్ని మరిచిపోయి లంచాల మయం చేస్తూ మానవత్వాన్ని స్వేచ్ఛను తుంగలో తొక్కేస్తున్నారు. స్వార్థం అనే పిరికి భావనలో చిక్కుకొని లంచాలనే దురాశ కోరల్లో చిక్కుకొని, పాలకులు అధికారం కోసం ఉచితాలు పేర్లు చెప్పి, అభివృద్ధి అనే మూలాలను మరిచి మొత్తం రాజ్యాంగం లో పొందుపరిచిన వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం చేస్తున్నారు. ఈరోజు 76 వ సంవత్సరం రాజ్యాంగం ఏర్పడిన దినోత్సవం జరుపుకుంటున్న ఇలా భారతీయులంతా ఐకమై తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి మళ్ళీ పోరాడాల్సిన సమయం ఏర్పడింది అని గుర్తించాల్సిన సమయం అయితే ఆసన్నమైనదృస్తున్నది

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు
## తిలకించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మరియు ప్రముఖులు

అనంతపురం, జనవరి 26 (అనంత ప్రభ)

స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, వాగా, షైనీ, విక్కీలు ముందుగా ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ వి కి, జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికాయి. అనంతరం గౌరవ వందనం చేశాయి. విన్యాసాలులో భాగంగా... మత్తుపదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆతర్వాత తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేశాయి. అనంతరం... అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. ఈ నాలుగు జాగిలాలు పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడం మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం మంగళగిరి ప్రత్యేకంగా 8 నెలల శిక్షణ కూడా



పొందాయి. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ, డీఎస్పీల పర్యవేక్షణలో ఆర్ ఎస్ ఐ జాఫర్ ఆధ్వర్యంలో డాగ్ హ్యాండ్లర్స్ సూర్యనారాయణ, మనోహర్, భీమ్లానాయక్, చాంద్ బాషాలు జాగిలాల విన్యాసాలకు మంచి తర్ఫీదునిచ్చారు

## లి జై కిసాన్ ఫౌండర్ కు "అనంత అవార్డు"

ఉరవకొండ, జనవరి 26 (అనంత ప్రభ)

జై కిసాన్ ఫౌండర్ కు అనంత అవార్డు వచ్చింది. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా అనంత అవార్డును కిసాన్ ఫౌండర్ దంపతులు నాగమల్లి ఓబులేష్, శ్రీమతి రజిని కుమారి అందుకున్నారు.

ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా రైతుకులకు సేవ చేయటంలో నిమగ్నమయ్యారు. సేవలకు ప్రతి రూపమే అనంత అవార్డు అన్నారు. దేశానికి వెన్నెముక రైతన్నే అన్న సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి అవార్డు గ్రహీత ఓబులేష్. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన అనేక మొక్కలు నాటారు. అధిక దిగుబడులు రావటానికి నూతన వంగడాలను తెప్పించి రైతులకు అవగాహన కార్యక్రమాలు పెంపొందించడం దిగుబడి అధికంగా పొందటానికి ప్రణాళికలు రచించటం అవార్డు గ్రహీత ముఖ్య కర్తవ్యం గా భావిస్తారు. ఉరవకొండ లో వ్యవసాయ కార్యాలయము, అధికారులు ఉన్నప్పటికీ వారు ఏనాడూ క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా కేవలం కార్యాలయాలకై పరిమితమై వచ్చామా వెళ్ళామా జీతం పొందామా అన్న సూత్రాలను అమలుపరుస్తుండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ రైతు సంక్షేమమే కిసాన్ ఫౌండర్ ధ్యేయమైన అజెండగా వ్యవహరించే వ్యక్తికి అవార్డు రావడం అనంత జిల్లాలోని రైతులందరికీ అవార్డు రివార్డు వచ్చిన హర్షాతిరేకాలను గ్రామీణ సేవా సమితి అధ్యక్షులు, తాలూకా కాకతీయ సేవా సమితి అధ్యక్షులు, ఊరగాద్రి కళా పీఠం అధ్యక్షులు మాలపాటి శ్రీనివాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయాధికారులకు జై కిసాన్ ఫౌండర్ ఒక దిక్సూచి, మార్గదర్శి కావాలంటూ మాలపాటి శ్రీనివాసులు విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## లహరి డాన్స్ ఫిట్నెస్ అకాడమీ రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీమతి బోయ గిరిజమ్మ

అనంతపురము, జనవరి 26 (అనంత ప్రభ)

అనంతపురము నగరంలోని లహరి డాన్స్ ఫిట్నెస్ అకాడమీ వారు విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక టి.టి.డి కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన రజతోత్సవ వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాన్స్ అకాడమీ విద్యార్థులచే ప్రదర్శించిన పలు నృత్య రూపాలను వీక్షించారు. ఉభయ అనంతపురము జిల్లా వ్యాప్తంగా వివిధ నృత్య రూపాలలో శిక్షణ ఇస్తున్న సుమారు 25 మంది నాట్య గురువులకు చైర్ పర్సన్ గారు శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ భారత సంస్కృతిలోని 64 కళల్లో అతి ముఖ్యమైనది నృత్యం, కాలి గోటి నుండి కనుబొమ్మల వరకు లయబద్ధంగా అభినయిస్తూ, హావభావాలు పలికించడం గొప్ప కళ. ఎన్నో కళలకు పుట్టినిల్లు అనంతపురము జిల్లా, అలాంటి గొప్ప కళల్లోని




నృత్యాన్ని అనంతపురము జిల్లాలో 25 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న లహరి డాన్స్ ఫిట్నెస్ అకాడమీ యాజమాన్యం, డ్యాన్స్ మాస్టర్ శ్రీ హరి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నగర పాక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, సినీ డాన్స్ మాస్టర్ శ్రీమతి జయ గారు, డాన్స్ మాస్టర్లు, పుర ప్రముఖులు మరియు ఔత్సాహికులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన మంత్రి హరీష్ బాబు

ధర్మవరం, జనవరి 26 (అనంత ప్రభ)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజల హక్కులను, స్వేచ్ఛలను కల్పించి, దేశవ్యాప్తంగా ప్రతి భారతీయునికీ సమానత్వం, చట్టపరమైన హక్కులు సమకూర్చిన రాజ్యాంగాన్ని గౌరవించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉంది అని హరీష్ బాబు అన్నారు.

ముఖ్యంగా, భారతదేశం గణతంత్రంగా అవతరించినప్పుడు ప్రజల జీవితాల్లో వచ్చిన పరివర్తనలపై ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా, హరీష్ బాబు ప్రతి ఒక్కరు దేశం కోసం కృషి చేయాలని, దేశ ప్రజల హక్కులను పరిరక్షించేందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలని



తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి నాయకులు శ్యామ్ రావ్, డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాస్,ఎర్రజోడు లోకేష్, జింక రామాంజనేయులు, సాకే ఓబ్లేస్, జూటూరు వెంకటేష్, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం వచ్చిన సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు

శింగనమల, జనవరి 26 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారము ప్రకటించిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కదిరిప్ప,ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు



మన్నెపాకుల రమేష్, చిన్న జలాల్పురం ఓబులేసు, చంద్ర,పుల్లన్న,నాగేంద్ర,పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 27 01 2025 MONDAY qxp_Layout 1 26-01-2025 09:36 PM Page 2



## విజన్ ఆధ్వర్యంలో యాడికి, కత్తిమానిపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



యాడికి, జనవరి 26 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మొదట జాతీయ జెండాను ఎగురవేశారు, రాజ్యాంగ పితామహులు డా. బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరిస్తూ మన రాజ్యాంగాన్ని తయారు చేయడం కోసం అనేక దేశాలు తిరిగి ఎంతో శ్రమకోర్చి అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనకు అత్యుత్తమ విధానాలతో కూడిన జీవన విధానమును అమల్లోకి వచ్చేలా కృషి చేసిన మహనీయులను అందరినీ స్మరించుకున్నారు, అలాగే చెన్న కేశవ స్వామి ఆలయ సమీపంలో ఉన్న గాంధీ గారి విగ్రహం వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు, అనంతరం కత్తిమానిపల్లి గ్రామంలో పిన్నె పల్లి , ఓబుళాపురం గ్రామ విజన్ విద్యార్థులచే తల్లిదండ్రుల సమక్షంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విజన్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎంతో ఆనందంగా మా గ్రామంలో ఈ వేడుకలను నిర్వహించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆ గ్రామ ప్రజలు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో విజన్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కోనుప్పలపాడు గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




యాడికి, జనవరి 26 (అనంత ప్రభ)
యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మారికె రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సచివాలయ అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాలలు వేశారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామలక్ష్మమ్మ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చేందుకు ఎందరో స్వాతంత్ర సమరయోధులు, నాయకుల త్యాగాలు మరువలేనివని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మన గ్రామాన్ని అందరము కలసి అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. అనంతరం అధికారులకు, గ్రామస్తులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మారికె రామాంజనేయులు, రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న యాడికి సర్పంచ్ పండు అనురాధ,శ్రీరాములు



యాడికి, జనవరి 26 (అనంత ప్రభ)
76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వైజాగ్ జిల్లా కోర్టు ఆవరణంలో యాడికి సర్పంచ్ పండు అనురాధ, ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పండు శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైజాగ్ జిల్లా కోర్టు ప్రాంగణంలో తన కుమారుడు లాయర్ వంశీతో కలసి పాల్గొన్నట్లు తెలిపారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీమతి బోయ గిరిజమ్మ




అనంతపురం, జనవరి 26 (అనంత ప్రభ)
76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఏర్పాటు చేసిన జండా వందన వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య భారతం ఆవిర్భవించినా, భారతదేశ పౌరులకు 1950 జనవరి 26 వ తేదీన భారత రాజ్యాంగ అమలుతో సంపూర్ణ స్వేచ్ఛ లభించింది. ఈ స్వేచ్ఛను మనకు అందించడానికి ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన వారు కొందరైతే, వారి జీవితాన్నే జాతికి అంకితం చేసిన వారు మరికొందరు. వారందరినీ స్మరిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడు నడుచుకోవాలని, ఉద్యోగ నిర్వాహణలో ప్రతి ఒక్క ఉద్యోగి రాజ్యాగానికి అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లలో ఉత్తమ పౌర సేవలు అందించిన 50 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ రామచంద్రా రెడ్డి గారు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది మరియు అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థులచే 225 అడుగుల జాతీయ జెండా ఊరేగింపు



యాడికి, జనవరి 26 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థులు రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. 225 అడుగుల జాతీయ జెండా ఊరేగింపు యాడికిలో ప్రదర్శించారు. 225 అడుగుల జాతీయ జెండాతో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ వద్ద నుండి మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. మహాత్మాగాంధీ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యాడికి సిఐ ఈరన్న మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగంతో మనకు స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అమలుపరచుకుంటూ రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. స్టార్ పారడైజ్ హైస్కూల్లో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాలలో స్టార్ ప్యారడైజ్ హై స్కూల్ మేనేజ్మెంట్ నాగేంద్ర, ఇలాహి, రంగ, ఉపాధ్యాయులు, దాసరి కృష్ణ, ఆదిత్య పవన్, చంద్రశేఖర్, మే ఐ హెల్ప్ యూ పౌండేషన్ సభ్యులు ధ్రువ నారాయణ, రామ్మోహన్, చంద్రశేఖర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, రమేష్ నాయుడు



యాడికి, జనవరి 26 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు యాడికి గ్రామ పంచాయితీ కార్యాలయం నందు నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు 26 జనవరి1950. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని, కావున ప్రతి పౌరుడూ తన హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు మరియు దేశాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు, అనంతరం యాడికి మండల అధికారులకు, ప్రజలకు, నాయకులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీర రాజు, ఈ ఓ అశ్వర్థ నాయుడు, ఏవో నాగేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు,గుంత తిరుపతి, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డు సభ్యులు మేకల రామచంద్ర, బాల పెద్దయ్య, దాసరి శ్రీధర్, పేరం పరమేశ్వర రెడ్డి, శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, పామిశెట్టి నాగరాజు, చిట్టెం రెడ్డి బాలరెడ్డి, పొత్తురు కృష్ణకుమార్ మరియు ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మానవ హక్కులు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. అడ్వకేట్ వై వి మూర్తి -మహాక లోగో ఆవిష్కరణ




ఉరవకొండ, జనవరి 26 (అనంత ప్రభ)
ఎవరైనా మానవ హక్కులు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అడ్వకేట్ వైవి మూర్తి హెచ్చరించారు. ఆయన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆయన లోగో ఆవిష్కరించారు.
అనంతపురం పట్టణంలో ఆదివారం మానవ హక్కుల రక్షణ నూతన లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మానవ హక్కుల రక్షణ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ వివై మూర్తి అడ్వకేట్ ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలే గుండ్ల శేఖర్ పాల్గొన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులను ఎవరైనా ఉల్లంఘిస్తే అలాంటి వారిపై మానవ హక్కుల పరిరక్షణ సంస్థను ఆశ్రయించాలని వారు పిలుపునిచ్చారు. పౌర హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. మానవ హక్కుల ను ఎవరైనా ఉల్లంఘిస్తే మానవ హక్కుల పరిరక్షణ సంస్థను ఆశ్రయిస్తే అట్టివారికి ఇచ్చేదోడు వాదోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా సీన, జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం ఉరవకొండ టౌన్ అధ్యక్షులు వీరేంద్ర గారు రవి సామాజిక కార్యకర్త రఘు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిన జాతీయ సెలవు దినముగా ప్రకటించాలి. - బంజారా నేతల డిమాండ్



ఉరవకొండ, జనవరి 26 (అనంత ప్రభ)
సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 14,15న జాతీయ సెలవు దినముగా ప్రకటించాలని 15 కోట్లు బంజారాలు మాట్లాడేగోర్ బోలి ని రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ 8లో చేర్చి బంజారా సమాజంలో అగ్ర గన్యులుగా పేరు గడించిన బాబా లకిషా బంజారా సద్గురు సేవాలాల్ మహారాజ్ బంజారా బుక్య బాణా నాయక్ విగ్రహాలను భారత పార్లమెంట్ భవనములు ఏర్పాటు చేయాలని బంజారా సంఘం జాతీయ నేత సేవాలాల్ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎస్.కె కేశవ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఆదివారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా నందు గురు నానక్ సామా సంగ్ మహారాజ్ ఆలయంలో సేవాలాల్ మహారాజ్ మాలా ధారణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటైన ఆధ్యాత్మిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బంజారాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి సహాయ పడవలసిన అవసరం ఎంతైనా ఉందని కర్ణాటక తరహాలో ఆంధ్రాలో కూడా తాండా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను అంతరించిపోతున్న కళలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు ప్రభుత్వం సేవలాల్ జయంతి నిర్వహణకు 100 కోట్లు కేటాయించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని మహారాష్ట్రలో పోరియాగడ్ నందు 750 కోట్లతో నంగారా భవనం మ్యూజియంమును ఏర్పాటు చేశారని అలాగే సేవాలాల్ మహారాజ్ జన్మస్థలమైన సేవాగడ్ నందు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అదే మాదిరిగా నంగారా భవనం మ్యూజియం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు సేవాలాల్ మహారాజ్ తన ధర్మ బోధనల ద్వారా జాతిని జాగృతి ఐకమత్యము అక్షరాస్యత వైపు ప్రత్యేక శ్రద్ధ వహించారని నేటి యువతరం బంజారా సమాజం సేవాలాల్ అడుగుజాడలలో పయనించి జాతి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో నంగ రేర్ నాయక్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ బంజారా సంఘం ప్రతినిధులు దాసు నాయక్ మాజీ జెడ్పిటిసి తులసీదాస్ నాయక్ ఎస్ కె మహిపతి నాయక్ మాజీ సర్పంచ్ హాలియా నాయక్ నంగరేర్ నంగార్జీ కె సోమ్లా నాయక్ వెటర్నరీ అసిస్టెంట్ ఎస్ బద్రు నాయక్ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ రమావత్ దక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



అనంతపురం, జనవరి 26 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు నగరంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు బహుజన్ సమాజ్ పార్టీ అనంతపురం నియోజకవర్గం కన్వీనర్ కంచ గోపాల్ ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గద్దల నాగభూషణం మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పడిన శ్రమ కష్ట నష్టాలను గూర్చి వివరించారు జిల్లా ఇంచార్జ్ కొత్తూరు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చటానికి ప్రయత్నం చేస్తున్నదని మనమందరం ఐకమత్యంగా ఉండి అప్రమత్తతతో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సూచించారు బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాములు గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం వలనే ఈరోజు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు ఎంతో ఎంతో అభివృద్ధి చెందాయని అయినప్పటికీ బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లకు తూట్లు పలవాలని చూస్తున్నదని రిజర్వేషన్లు రక్షించుకోవడానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు ఐకమత్యంతో పోరాడాలని అందుకు ఉద్యమాలే శరణ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు గవ్వల ఓబులేసు బీసీ సమన్వయ కమిటీ నాయకులు సోడాల ఆదినారాయణ ముస్లిం మైనారిటీ నాయకులు షేకు ఎస్టీ నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## శింగనమల హెడ్ కానిస్టేబుల్ సి గంగాధర్ కి ఏఎస్ఐగా పదోన్నతి



శింగనమల, జనవరి 26 (అనంత ప్రభ)
శింగనమల మండల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సి గంగాధర్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు.సీఐ కౌలుట్లయ్య,ఎస్ఐ విజయ్ కుమార్ , ఏఎస్ఐ చితంబరయ్య, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం



కూడేరు, జనవరి 26 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలో ఆదివారం రోజున గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సచివాలయం అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు గ్రామపంచాయతీలో వారు అందించిన సేవలకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా వారికి సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, సచివాలయ సిబ్బంది. పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తే జనసేన అజెండా




పామిడి, జనవరి 26 (అనంత ప్రభ)
స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి జనసేన పార్టీ అజెండా అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ పేర్కొన్నారు. జనసేన పార్టీ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో ఆదివారం నియోజవర్గ ఇన్చార్జ్ 'గౌతమ్ కుమార్' పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ.. సమానత్వం... సౌభ్రాతృత్వానికి ప్రతీక భారతదేశ రాజ్యాంగం... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తే తమ పార్టీజనసేన అజెండాఅని తెలిపారు.జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములవుతామని గౌతమ్ తెలిపారు ..ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జి గౌతమ్ కుమార్, ఉరవకొండ కన్వీనర్ చంద్రశేఖర్, వజ్రకరూరు కన్వీనర్ కేశవ్, రాజేష్, రమేష్, మల్లికార్జున, మల్లేష్ గౌడ్, మణి కుమార్, అనిల్, వంశీ, బోగేష్, హర్ష, దినేష్ తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓగా నిర్మల కుమారి ఎంపిక



శింగనమల, జనవరి 26 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నందు ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకు శింగనమల ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న నిర్మల కుమారి ఉత్తమ ఎంపీడీఓ గా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ,జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. శింగనమల ఎంపీపీ యోగేశ్వరి,సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది,ఉపాధిహామి సిబ్బంది ఎంపీడీఓ నిర్మలకుమారి కి శుభాకాంక్షలు తెలిపారు.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం.



ఉరవకొండ, జనవరి 26 (అనంత ప్రభ)
76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి వెంకటేష్ నాయక్ మరియు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. డా. వెంకటేష్ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం మాట్లాడుతూ జనవరి26 1950 వ సంవత్సరం మన రాజ్యాంగం అమలోనికి వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నదని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని విధిగా గౌరవించి చట్టం ప్రకారం నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమవిధులను బాధ్యతలు సక్రమంగా నెరవేర్చాలని అప్పుడే మన దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుటర్ ఎస్ ఎం డి. షఫీ, సూపర్వైజర్ స్వర్ణలత ఫార్మాసిస్టు మంగమ్మ ఎల్టి రాణి స్టాఫ్ జినాతున్నిసా హెల్త్ అసిస్టెంట్ ముకుందర్ ఆశాలు పాల్గొన్నారు

AP 4PG 27 01 2025 MONDAY qxp_Layout 1 26-01-2025 09:36 PM Page 3



## కమ్మూరులో ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవం



కూడేరు, జనవరి 26 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల నందు ఆదివారం రోజున పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానిక తెదేపా నాయకులు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ పల్లకి వీరస్వామి, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్ , పెనికిచెర్ల ఎర్ర స్వామి, జిలాన్ ఓబయ్య, కనగానపల్లి ఈశ్వరయ్య, పి రమేష్ , బూత్ కన్వీనర్ బోయ ఎర్రి స్వామి, ఎలిమెంట్ స్కూల్ చైర్మన్ చైర్మన్ దేవేంద్ర బ్రహ్మయ్య పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన సచివాలయ అధికారులు



కూడేరు, జనవరి 26 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో ప్రభుత్వ సచివాలయం నందు సచివాలయ అధికారులు స్థానిక సర్పంచ్ వద్దే రమాదేవి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గీతాన్ని ఆలపించి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వద్దే రమాదేవి, సచివాలయ అధికారులు, మరియు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చోళసముద్రం విద్యార్థి రంజిత్



కూడేరు, జనవరి 26 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామానికి చెందిన రంజిత్ వయస్సు 14 సంవత్సరాలు అనే అబ్బాయి సత్య సాయి జిల్లా నల్లమడ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న రంజిత్ చదువుకోవడానికి పాఠశాలకు వెళ్లాలని తన సొంత గ్రామం చోళసముద్రం నుండి విద్యార్థి చదివే నల్లమడ పాఠశాలకు వెళ్లాలని చెప్పడంతో తన తల్లిదండ్రులు శనివారం ఉదయం 10గంటలకు బస్సు ఎక్కించారు. తరువాత అతను స్కూల్ దగ్గరకి వెళ్ళలేదుని సమాచారం రావడంతో రంజిత్ ఇంటికి తిరిగి రాకపోవడంతో స్కూలుకి వెళ్లకపోవడంతో విద్యార్థి ఆచూకీ కోసం తల్లిదండ్రులు ఎంత ప్రయత్నించిన ఆచూకీ తెలియకపోవడంతో ఈ అబ్బాయి ఎక్కడైనా కనిపిస్తే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి 7799141873, 9160674359 సమాచారం ఇవ్వాలని రంజిత్ తల్లిదండ్రులు తెలియజేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న అనంత మొబైల్ కోర్టు జడ్జి సృజన కుమార్ దంపతులు



ఆత్మకూరు, జనవరి 26 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు ఆదివారం రోజున దేవస్థానం నందు అర్చకులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా మొబైల్ కోర్టు న్యాయమూర్తి సృజన కుమార్ దంపతులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు జిల్లా మొబైల్ కోర్టు న్యాయమూర్తి సృజన కుమార్ కు శాలువా కప్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొబైల్ కోర్టు జిల్లా న్యాయమూర్తి సృజన కుమార్ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు , మరియు ఆలయ క్లర్క్ ఆనంద్, మరియు ఆలయ సిబ్బంది పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.




## దేశాభివృద్ధి, వీరశైవాభి వృద్ధికి అడుగులు



ఉరవకొండ, జనవరి 26 (అనంత ప్రభ)

దేశఅభివృద్ధి వీర శైవ సంఘం అభివృద్ధికి ముందడుగులు వేయాలని ఆ సంఘం నేతలు పిలుపునిచ్చారు. 76 గణతంత్ర దినోత్సవాన్ని వీరశైవ కళ్యాణమండపం నందు ఉరవకొండ వీరశైవ సంక్షేమ సమాజం నియోజకవర్గ అధ్యక్షులు పాటిల్ నాగన్ గౌడ్ పథకావిష్కరణ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం మనకు అందించిన మౌలిక వసతులను కాపాడుకుంటూ ప్రాథమిక విధులను నిర్వహిస్తూ దేశాభివృద్ధికి సంఘం అభివృద్ధికి అందరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఆర్డిటి మల్లికార్జున గౌరవ సలహాదారుడు దేశాయి గంగాధర్ కార్యదర్శి పాటిల్ నిరంజన్ గౌడ్ సహాయ కార్యదర్శి బొజ్జప్ప కోశాధికారి దేశాయి వీరేష్ వీరశైవ సమాజం నాయకులు చంద్రిక మల్లికార్జున రాజన్నగౌడ్ ఆర్టీసీ రిటైర్డ్ శంకర్ గౌడ్ రాకెట్ల మఠం వీరేష్ స్వామి బసవేశ్వర యువజన సంఘం నాయకులు దేశాయ్ ప్రసాద్ దేశాయి ఎర్రి స్వామి దేశాయ్ లోకేష్ దేశాయి చిన్న బండేష్ దేశాయ్ మహేష్ మేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కూడేరు సచివాలయం-1 వైభవముగా 76వ గణతంత్ర వేడుకలు



కూడేరు, జనవరి 26 (అనంత ప్రభ)

కూడేరు మండల స్థానిక మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయం సచివాలయం –1 పరిధిలోని ఆదివారం రోజున 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామ సర్పంచు ఆధ్వర్యంలో ఆయా పంచాయతీ సచివాలయం నందు ప్రభుత్వ అధికారులతో కలిసి స్థానిక సర్పంచ్ మరియు తెదేపా నాయకులు జెండా ఎగరవేయడం గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ గీతాన్ని ఆలపించి జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీను లలితమ్మ , ఎంపీడీవో కుళాయి స్వామి, ఈ ఓ ఆర్ డి రాధాకృష్ణ, సచివాలయ అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికుమార్ , వెల్ఫేర్ సత్యా, రామేశ్వరి, మహిళా సంరక్షరాలు రమణమ్మ, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు జయ ప్రకాష్ గౌడ్, వాల్మీకి సంఘం అధ్యక్షులు, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ బొమ్మయ్య, బాటా వెంకటేశ్వర్లు, గొల్ల వెంకటేష్, సన్నీరప్ప గారి నారాయణస్వామి, శ్రీధర్ నాయుడు, అంకే బీమా , రామాంజనేయులు, వి. శీనా , ఎద్దుల సుధాకర్ , కాంట్రాక్టర్ వెంకటప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, ధనుంజయ్య, చిన్న ఈశ్వరయ్య తదితర తెదేప నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## విద్యా వికాసం దేశభక్తి,క్రమ శిక్షణకు కేరాఫ్ 'సువిద్య'



ఉరవకొండ, జనవరి 26 (అనంత ప్రభ)

దేశభక్తి, క్రీడా స్ఫూర్తి, విద్యా వికాసం క్రమశిక్షణకు కేరాఫ్ గా సువిద్యా ట్యుటోరియల్స్ నిలుస్తోంది. గుణాత్మక విద్య బోధన జరుగుతోంది. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వాహకుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

ఉరవకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ క్రీడా మైదానంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్, అర్బన్ సీఐ, ఎస్.ఐ మహానంది, జనార్ధన్ నాయుడు పాల్గొన్నారు. అనంతరం సువిద్య ట్యుటోరియల్ విద్యార్థుల చేసిన మార్చ్ ఆకట్టుకుంది. అంతకుముందు ముఖ్య అతిధులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్వతంత్ర సమరయోధులు గురించి ఉపన్యాసం ఇచ్చిన విద్యార్థులకు, ఉత్తమ మార్చ్ ఫస్ట్ చేసిన వారికి, ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులలో నైపుణ్యం, క్రీడాస్ఫూర్తి, మనో వికాసం, దేశ భక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు విద్యార్థులకు ఎన్.సీ.సీ తరహాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు సువిద్య ట్యుటోరియల్ నిర్వహకుడు సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం లంబోదర యువత శివమణి, ప్రశాంత్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూడేరు, జనవరి 26 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి మండల డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల నందు విద్యార్థి, విద్యార్థినీలు పెద్ద ఎత్తున దేశభక్తి గీతాలతో మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సాంస్కృతి కార్యక్రమాలను వీక్షించడానికి విద్యార్థి, విద్యార్థిని తల్లిదండ్రులను పెద్ద ఎత్తున హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి సంతోషపడ్డారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ,, గణతంత్ర దినోత్సవము యొక్క ప్రాముఖ్యతను భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అయేషా సిద్ది మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రెండవ లిఖిత రాజ్యాంగం అని, రాజ్యాంగాన్ని గౌరవించాలని,ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సూరిబాబు, డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, వీఆర్వోలు రమేష్ శర్మ,లింగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనంతపురంలోని వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు




అనంతపురం, జనవరి 26 (అనంత ప్రభ)

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి.. హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీం, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన అనంత వెంకటరామిరెడ్డి

2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో వైఎస్ జగన్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించామన్న అనంత వెంకటరామిరెడ్డి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందన్న అనంత వెంకటరామిరెడ్డి కేంద్రం ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజల హక్కులను కాపాడాలన్న అనంత

## స్వరాజ్యయజ్ఞంలో సమిధులైన మహనీయుల త్యాగమే స్వతంత్ర భారతదేశం : ముసలి రెడ్డి..




పామిడి, జనవరి 26 (అనంత ప్రభ)

పామిడి పట్టణము మరియు మండల పరిధి గ్రామాలలో 76 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పామిడి పట్టణ కేంద్రం భావసార క్షత్రియ కాలనీలోని ప్రాథమిక పాఠశాల నందు మరియు పొగరురూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు జాతీయ జెండాను ఎగురవేసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటున్నామని, ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నమనీ, ఈ రోజున భారత జాతీయ జెండాను ఎగరవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించడం అయినది. 1947 ఆగస్టు 15న దేశానికి స్వతంత్రం వచ్చిన 1950 దషకంలోనే భారత్కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారని ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధుల ను స్మరించుకోవడం జరిగింది..

## 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



వజ్రకరూరు, జనవరి 26 (అనంత ప్రభ)

చా బాల గ్రామపంచాయతీ వజ్రకరూరు మండలం అనంతపురం జిల్లా

అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం చాబా ల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు 76వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మల్లెల. జగదీష్ గారు పతకవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వెల్ఫేర్అసిస్టెంట్ నరేష్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, గ్రామ పెద్దలు కమటం శ్రీనివాసులు కేంచక్కగారి ఈశ్వరయ్య, భీమ లింగ, ధర్మపురి ప్రభాకర్ రెడ్డి, సాకే ఉభయ పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయము నందు ఘనంగా గణతంత్ర వేడుకలు..



పామిడి, జనవరి 26 (అనంత ప్రభ)

పామిడి పట్టణం తహసీల్దార్ కార్యాలయం నందు 76వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గణతంత్ర వేడుకలను జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పామిడి పట్టణ తహసిల్దార్ స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. భారతదేశ%శీ% రాజ్యాంగ రచరికం నుండి సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ మారింది. 1950 దషకం లోనే భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో మహనీయులు స్వరాజ్య పోరాటంలో సమితులుగా మారారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్క తాటిపైకి తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ.

ఈ కార్యక్రమంలో పామిడి మండల తహసిల్దార్ శ్రీధరమూర్తి, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయపు డిప్యూటీ తహసీల్దార్లు లక్ష్మీనారాయణ రెడ్డి, విజయకుమార్, ఆర్ఐ శామ్యూల్ బెంజమిన్ ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మదరస నందు ఘనంగా గణతంత్ర వేడుకలు..



పామిడి, జనవరి 26 (అనంత ప్రభ)

పామిడి పట్టణం మదరస నందు 76వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గణతంత్ర వేడుకలను జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా మదరసా పెద్దలు స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. భారతదేశ%శీ% రాజ్యాంగ రచరికం నుండి సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ మారింది. 1950 దషకం లోనే భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో మహనీయులు స్వరాజ్య పోరాటంలో సమితులుగా మారారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్క తాటిపైకి తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో మదరసా పెద్దలు మరియు పిల్లలు పాల్గొన్నారు..

## శ్రీ వివేకానంద పబ్లిక్ హై స్కూల్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కల్యాణదుర్గం, జనవరి 26 (అనంత ప్రభ)

ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా కరెస్పాండెంట్ అయిన శ్రీమతి కే సనీత సంగప్ప గారు మరియు అకాడమిక్ డైరెక్టర్ అయిన కే. నరసింహ చారి గారు హాజరయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం గురించి పిల్లలకు ఉపన్యసిస్తూ భావి భారత పౌరులుగా తయారు కావాలని దేశాభివృద్ధికి పాటుపడాలని, అభివృద్ధి చెందిన దేశాలతో పాటు భారతదేశ అభివృద్ధికి తోడ్పడాలని సందేశమిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భారత దేశ చిత్రపట ఆకారంలో నిలబడి మూడు రంగుల జెండాతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఎం. వన్నూరు స్వామి మరియు ప్రైమరీ ప్రధానోపాధ్యాయుడు పి .ఖాసిం మరియు ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.

AP 4PG 27 01 2025 MONDAY qxp_Layout 1 26-01-2025 09:36 PM Page 4



# మీనాక్షి చౌదరి ఫస్ట్ క్రష్ ఎవరో తెలుసా.. ఎవరితో ప్రేమలో పడిందంటే?





చాలా మంది హీరోయిన్స్ విషయంలో తమ మొదటి సినిమా తోనే మంచి డెబ్యూ అందుకోవడంతో సాలిడ్ ఆఫర్స్ అందుకుంటారు కానీ కొందరి కేసుల్లో ఇలా ఉండదు. కొందరికి సరైన హిట్ రాకపోయినప్పటికీ వరుస ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. ఇలా ఒక ఫ్లాప్ బ్యూటీ తెలుగు సినిమా సహా సౌత్ లో మంచి హ్యాపెనింగ్ హీరోయిన్ గా మారుతుంది.

కాగా ఆ హీరోయిన్ ఎవరో కాదు లేటెస్ట్ గా సంక్రాంతికి వస్తున్నాం తో సెన్సేషనల్ హిట్ అందుకున్న బ్యూటీ మీనాక్షి చౌదరి. కాగా మీనాక్షి సినిమాలోకి ఎంటర్ అయ్యిందే మాస్ మహారాజ ఖిలాడీ సినిమాతో అని అందరికీ తెలుసు. కాగా అందులో మీనాక్షి చూపించిన హాట్ షోకి తెలుగు యువత మెస్మరైజ్ కూడా అయ్యారు. అలా ఫ్లాప్ తోనే తన ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఈ తర్వాత ఏమాత్రం తగ్గలేదు.

ఇలా ఒక హిట్టు ఒక ఫ్లాప్ తో తెలుగు సినిమాలో తమిళ్ సినిమాలో హాట్ టాపిక్ గా ఈమె నిలిచింది. అయితే ప్రతీ హీరోయిన్ విషయంలో ఉన్నట్టే ఈమెకి కూడా ఏమన్నా లవ్ స్టోరీలు ఉన్నాయా, అఫైర్స్ ఉన్నాయా అనేది కూడా అప్పుడప్పుడూ చర్చకి వస్తాయి. కాగా ఇపుడు ఇలానే ఓ ఇంట్రెస్టింగ్ ప్రశ్న యాంకర్ సుమ నుంచి ఆమెకి ఎదురు కాగా ఈమె లైఫ్ లో ఇప్పుడు వరకు ఎవరికీ తెలియని ఇంట్రస్టింగ్ చాప్టర్ ని చెప్తున్నాను అని తెలిపింది.

కాగా ప్రతీ ఒక్కరికీ అమ్మాయిలో అబ్బాయిలో తమ లైఫ్ లో కనీసం ఒక్కసారి అయినా కూడా ఒక క్రష్ తప్పకుండా ఉంటారు అని చెప్పుకొచ్చింది. అలానే తన లైఫ్ లో కూడా ఒక క్రష్ ఉన్నారని చెప్పుకొచ్చింది. తన లైఫ్ లో అది కూడా తొమ్మిదో తరగతిలోనే అంటూ అసలు విషయం చెప్పింది. తన టీచర్ అంటే ఎంతో క్రష్ ని తాను మాత్రమే కాదు తమ క్లాస్ లో మిగతా అమ్మాయిలు అంతా ఆ టీచర్ కి ఫ్లాట్ అయ్యిపోయాం అంటూ తన ఫస్ట్ క్రష్ కోసం రివీల్ చేసింది.

అయితే ఇపుడు మాత్రం ఎవరు లేరు అన్నట్టే చెప్పుకొచ్చింది. సినిమాలో కానీ బయట కానీ ఎలాంటి ప్రేమ వ్యవహారాలు లేవని అంటుంది. కాగా ఇదే సందర్భంలో తన పెళ్లి కోసం కూడా ఓపెన్ అయ్యింది. అయితే పెళ్లి చేసుకుంటాను కానీ ఇప్పుడప్పుడే కాదు కొంత సమయం తర్వాత చేసుకుంటాను అంటూ పెళ్లిపై కూడా ఒక క్లారిటీ ఇచ్చేసింది ఈ హ్యాపెనింగ్ హాట్ బ్యూటీ. కాగా ఈ కొన్ని నెలల్లోనే తమిళ్ నుంచి ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అలాగే తెలుగులో మెకానిక్ రాకీ ఇపుడు సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాలతో పలకరించింది. ఇక ముందు కూడా మరిన్ని సినిమాలు తెలుగులో మరియు తమిళ్ లో కూడా చేస్తుంది.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్విందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ఆమె కోసం నిరాహార దీక్ష చేస్తా.. దారుణంగా అన్యాయం అంటూ నరేష్ సంచలన వ్యాఖ్యలు



సినీ పరిశ్రమలో సుదీర్ఘకాలం నటుడిగా, నిర్మాతగా కొనసాగుతున్న వారిలో సర్ వీకే నరేష్ ఒకరు. ఆయన తెలుగు సినిమా పరిశ్రమలో 52 ఏళ్లు పూర్తి చేసుకొన్నారు. అంతేకాకుండా జనవరి 20వ తేదీ ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా తన తన జీవిత భాగస్వామి పవిత్రా లోకేష్‌తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి విజయ నిర్మల గారికి, తెలుగు ప్రముఖులకు జరుగుతున్న అన్యాయం గురించి గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..

మా అమ్మ విజయనిర్మల అని కాదు. ఇండస్ట్రీలో చాలా మంది గొప్ప వాళ్లకు పద్మ అవార్డులు రాలేదు. పద్మ అవార్డుకు అర్హులైన వారిలో వరల్డ్‌లో మోస్ట్ డిజైరబుల్ పర్సన్ మా అమ్మ అని గొప్పగా చెప్పుకొంటాను. ఎందుకంటే ఆమె ఓ మహిళ డైరెక్టర్‌గా 46 సినిమాలకు దర్శకత్వం వహించారు. అయినా ఆమెకు పద్మ పురస్కారం రాకపోవడం చాలా బాధాకరం. కొంత బాధతో ఆగ్రహంతో చెబుతున్నాను. నా తల్లి బతికి ఉన్న సమయంలో ఆమెకు ఇష్టం లేకపోయినా ఢిల్లీ వరకు క్యాంపెయిన్ చేశాను. కానీ ఫలితం లేకపోయింది అని వీకే నరేష్ అన్నారు.

ఒక తెలుగు మహిళగా పద్మ అవార్డుకు అర్హత ఉందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా స్వయంగా రికమండేషన్ పంపించారు. కాబోతే అక్కడికి వెళ్లినప్పుడు.. కొన్ని అదృశ్య శక్తులు మాకు వ్యతిరేకంగా పనిచేశాయి. వారి గురించి, ఆ వివాదాస్పద అంశాల గురించి నేను మాట్లాడను. బీజేపీ వచ్చిన తర్వాత పద్మ అవార్డులను అర్హత ఇవ్వడంలో ఖచ్చితంగా మార్పు కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మరోసారి మా అమ్మకు పద్మ అవార్డు కోసం సిఫారసు చేస్తాను అని ఆయన తెలిపారు.

తెలుగు వారికి పద్మ అవార్డుల్లో అన్యాయం జరుగుతున్నది నిజమే. ఢిల్లీ లెవెల్స్ అవార్డులను ప్రభావితం చేసే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అంతేందుకు ఎన్టీఆర్‌కు భారత రత్న రాలేదు. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తికే గుర్తింపు లేదు. తెలుగు వారెందరికో ఈ అవార్డులు రాలేదు. ఎన్టీఆర్, విజయ నిర్మల లాంటి గొప్ప వాళ్లకు అవార్డులు రావాల్సిన అవసరం ఉంది. నేను ఇక నుంచి క్యాంపెయిన్ చేస్తాను అని నరేష్ అన్నారు.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com